

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత కలెక్టర్లదే

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు పై హైదరాబాద్ సచివాలయంలో మంగళవారం జిల్లాల కలెక్టర్ల తో సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. 04


# మహా పత్రిక

4-3-2026 వరంగల్










### వరంగల్ కమిషనరేట్‌లో

# ఘనంగా హోలీ సంబరాలు

## పోలీసులతో కలిసి డాన్స్ అదరగొట్టిన వరంగల్ సీపి

హోలీ పండుగను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం ఉదయం హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. బ్యాండ్ వాయిద్యాల మధ్య పోలీస్ అధికారులు, సిబ్బంది కమిషనర్ క్యాంపు కార్యాలయానికి చేరుకుని ఉత్సాహభరిత వాతావరణంలో సీపి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను అధికారులు, సిబ్బంది, మహిళలు, చిన్నారులు, రంగులతో ముంచెత్తారు. అనంతరం పోలీస్ కమిషనర్ తో పాటు అధికారులు, సిబ్బంది పరస్పరం ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు.

మహా వరంగల్ బ్యూరో

02



03

## సైనైడ్ కంటే ప్రమాదకరం గడ్డి మందు

హైదరాబాద్, కోటిలోని ఐఎంఏ కార్యాలయంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కిషన్ అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వైద్యులు హాజరయ్యారు. గడ్డి మందు (పారా క్వాట్) వల్ల జరుగుతున్న మరణాలు, భూమి సారంపై పడుతున్న దుష్ప్రభావాలపై విస్తృతంగా చర్చించారు.



04

## మంత్రి పొంగులేటిని కలిసిన జిల్లా కలెక్టర్

ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్ మంగళవారం హైదరాబాద్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.



05

## కొమ్మాల జాతరలో ముస్తాబైన ప్రభ బండి

వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలం కొమ్మాల గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతు న్నాయి.

# కొమ్మాల జాతర వేళ ట్రాఫిక్ మళ్లింపు

## గీసుగొండ సీఐ విశ్వేశ్వర్



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లాలో అత్యంత ప్రసిద్ధిగాంచిన కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర నేపథ్యంలో వరంగల్-నర్సంపేట ప్రధాన రహదారి పై పోలీసులు ట్రాఫిక్ మళ్లింపులు విధించడం జరిగిందని భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు గీసుగొండ సీఐ విశ్వేశ్వర్ తెలిపారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి బుధవారం రాత్రి వరకు అమల్లో ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.వరంగల్ నుంచి నర్సంపేట వైపు వెళ్లేవారు. మచ్చాపూర్ - పల్లరిగూడ - మొండ్రాయి - కొత్తపల్లి - ఉప్పరపల్లి - కోనాపురం -చెన్నారావుపేట గ్రామాల మీదుగా నర్సంపేట చేరుకోవాలి. అలాగే నర్సంపేట నుంచి వరంగల్ వైపు వచ్చేవారు. గిర్నిబావి - నాచనపల్లి - లక్ష్మీపురం - ఎల్కుర్తి - మచ్చాపూర్ మార్గం గుండా వరంగల్ చేరుకోవాలి. జాతర సందర్భంగా పోలీసులు సూచించిన మార్గాలను తప్పనిసరిగా అనుసరించాలని, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సహకరించాలని సీఐ ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రజలు, వాహనదారులు ముందస్తు ప్రణాళికతో ప్రయాణాలు చేసుకోవాలని పోలీసులు సూచించారు.

# బాలికలకు సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేసిన రోటరీ క్లబ్, ఎస్బిఐ

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరం 22 డివిజన్ లోని బ్యాంక్ కాలనీలో గల ఇన్నర్ వీల్ క్లబ్ లో రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఈస్ట్, ఎస్బిఐ బ్యాంక్ వారి సహకారంతో ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ వరంగల్, సహేలి, విజేత రూరల్ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 70 స్కూల్స్ బాలికలకు రీయుజబుల్ సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ డీఈవో రంగయ్య నాయుడు రోటరీ హైదరాబాద్ ఈస్ట్ ఎక్స్ గవర్నర్ గోపీనాథ్, డాక్టర్ శరత్ బాబు, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ అభిరామ్ విచ్చేశారు. ఈ సందర్భంగా డీఈవో రంగయ్య మాట్లాడుతూ బాలికలందరికి ఉపయోగపడే మంచి కార్యక్రమం అని అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఇలాగే ముందుకు తీసుకెళ్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇది అమలు చేసేలా చూస్తామన్నారు, రోటరీ మాజీ గవర్నర్ మాట్లాడుతూ ప్రాజెక్టు శక్తి అనే కార్యక్రమానికి ఎస్బిఐ పూర్తి మద్దతు ఇస్తున్నారని ఈ పాడ్స్ ఈకొ ఫ్రెండ్లీ హైజినిక్ గవర్నమెంట్ అప్రూవల్ యూని పాడ్స్ ఫౌండేషన్ వారు స్పాన్సర్ చేస్తున్నారని ఈ సందర్భంగా వీరందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ఫౌండర్ నేరెళ్ల శోభవతి , క్లబ్ అధ్యక్షురాలు మర్రి రేణుక, సెక్రెటరీ అర్చన, సహేలి ప్రెసిడెంట్ ఉష, విజేత సెక్రటరీ అరుణ, పీడీసీ సుమతి నాయుడు, సునీత, ఇన్నర్ విల్ మెంబర్స్, రొటేరియన్స్, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.




# వరంగల్ కమిషనరేట్‌లో ఘనంగా హోలీ సంబరాలు

## పోలీసులతో కలిసి డాన్స్ అదరగొట్టిన వరంగల్ సీపి





**మహా వరంగల్ బ్యూరో:** హోలీ పండుగను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం ఉదయం హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. బ్యాండ్ వాయిద్యాల మధ్య పోలీస్ అధికారులు, సిబ్బంది కమిషనర్ క్యాంపు కార్యాలయానికి చేరుకుని ఉత్సాహభరిత వాతావరణంలో సీపి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను అధికారులు, సిబ్బంది, మహిళలు, చిన్నారులు, రంగులతో ముంచెత్తారు. అనంతరం పోలీస్ కమిషనర్ తో పాటు అధికారులు, సిబ్బంది పరస్పరం ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ సంబరాల్లో ముఖ్యంగా పోలీస్ కమిషనర్ దంపతులు ఉత్సాహంగా హోలీ ఆడుతూ ఆకర్షణగా నిలిచారు. వీరి తో పాటు అధికారులు, సిబ్బంది తీన్మార్, నాగిన్ డాన్స్ స్టెప్పులతో నృత్యాలు చేస్తూ సాంప్రదాయ పద్ధతిలో ,ఆనందోత్సాహాల నడుమ హోలీ వేడుకలను జరుపుకుంటూ అధికారులు, సిబ్బందికి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, హోలీ పండుగ సౌహార్దం , సోదరభావం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శాంతి, సంతోషాలతో పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అంకిత్ కుమార్, ఏ.ఎస్పీ శుభం, ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రా, అదనపు డీసీపీ సురేష్ కుమార్, శ్రీనివాస్ తో పాటు ఏసీపీ లు ఇన్స్ స్పెక్టర్లు, ఆర్. ఐలు, ఆర్. ఎస్. ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పలువురు పోలీస్ పాల్గొన్నారు.







మహా పత్రిక
ANN తెలుగు

# సైనైడ్ కంటే ప్రమాదకరం గడ్డి మందు

- పారా క్వాట్‌ను వెంటనే బ్యాన్ చేయాలి
- గడ్డి మందు నిషేధంపై కేంద్ర మంత్రులను కలుస్తా
- గడ్డి మందు రద్దు వరకూ నా పోరాటం కొనసాగిస్తా
- ఐఎంఏ సదస్సులో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**హన్మకొండ మహా:** హైదరాబాద్, కోటిలోని ఐఎంఏ కార్యాలయంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కిషన్ అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వైద్యులు హాజరయ్యారు. గడ్డి మందు (పారా క్వాట్) వల్ల జరుగుతున్న మరణాలు, భూమి సారంపై పడుతున్న దుష్ప్రభావాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,"గడ్డి మందు సైనైడ్ కంటే ప్రమాదకరం అని అన్నారు. ఇది రైతులకు మాత్రమే కాకా రానున్న తరాలకు కూడా ముప్పుగా మారిందని పేర్కొన్నారు. రెండు మూడు చుక్కలు శరీరంలోకి వెళ్తేనే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గడ్డి మందును పూర్తిగా నిషేధించే వరకు తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ విషయమై అన్ని రాజకీయ పార్టీల ఎంపీలతో కలిసి ఒక ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేసి, వారి సంతకాలు సేకరించి కేంద్ర ప్రభుత్వానికి వినతి పత్రం అందజేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎంపీ వినోద్, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, డాక్టర్ అశోక్, ద్వారకనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# కిలాడి లేడీ ఆట కట్టించిన హనుమకొండ పోలీస్

**హన్మకొండ మహా:** హాస్టల్ లోనే ఉంటూ దొంగతనాలకు పాల్పడుతున్న మహిళను హన్మకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. నల్గొండ జిల్లాకు చెందిన లావుడి సరిత (27), తండ్రి నాగ నాయక్, కులం లంబడ, విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి 2023 సంవత్సరం నుండి నల్గొండ, హైదరాబాద్ తో పాటు నార్కెట్ పల్లి ప్రాంతాల్లో హాస్టళ్లలో ఉంటూ తనను తాను డాక్టర్ గా పరిచయం చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నది. ఈ క్రమంలో ఆమె పై నల్గొండ, మలక్‌పేట్, నార్కెట్‌పల్లి, చైతన్యపురి, నల్గొండ టూ టౌన్, ఉప్పల్, మిర్యాలగూడ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదై, గతంలో జైలుకు వెళ్లి వచ్చింది. గత నెల ఫిబ్రవరి 10 వ తేదీన ములుగు రోడ్డు లోని సన్ రైజ్ హాస్టల్ లో ఒక యువతి వద్ద ఉన్న సుమారు రూ.40,000 విలువైన ఒప్పో మొబైల్ ఫోన్, నయీమ్ నగర్ లోని స్వప్న గర్ల్స్ హాస్టల్ లో మరో యువతి హ్యాండ్‌బ్యాగ్‌లో ఉన్న రూ.5,000 నగదు దొంగతనం చేసినది. హాస్టల్లో ఉండేందుకు వార్డెన్ ఆధార్ కార్డు అడిగినప్పుడు, తన మొబైల్ లో ఆధార్ కార్డు చూపించి మరుసటి రోజు పంపిస్తానని మాయ మాటలు చెప్పి తప్పించుకునేది. ఆదివారం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్సై పరుశరాములు, సిబ్బంది అనుమాన స్పదంగా తిరుగుతున్న నిందితురాలిని చాకచక్యంగా పట్టుకుని, ఆమె వద్ద నుండి మొబైల్ ఫోన్, రూ.5,000 నగదు స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, హాస్టళ్లలో ఒకటి లేదా రెండు రోజుల కొరకు ఉండేందుకు వచ్చే వ్యక్తుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. అవసరమైతే వారి తల్లి దండ్రుల తో మాట్లాడాలన్నారు. అనుమానాస్పద వ్యక్తుల గురించి స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. నిందితురాలిని పట్టు కోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై పరశరాములు క్రైమ్ టీం అశోక్, రావుఫ్, చందన లిఖిత లను ఇన్స్పెక్టర్ అభినందించారు.

# హోలీ సంబరాల్లో పాల్గొన్న మహిళలు

## నృత్యాలతో అలరించిన మహిళలు



**తొర్రూరు మహా:** తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. మంగళవారం చంద్రగ్రహణం రావడంతో పట్టణంలో పాక్షికంగా హోలీ సంబరాలను కొన్ని వర్గాల ప్రజలు మాత్రమే ఉత్సాహంగా జరుపుకున్నారు. ప్రభుత్వ సెలవు దినం కావడంతో ఎక్కువగా కాలనీలలో ఉద్యోగస్తులు మహిళలు పోలీస్ సంబరాలు చేసుకున్నారు పట్టణంలో బీరప్ప నగర్ లో మైత్రి సొసైటీ కి సంబంధించిన వివిధ వర్గాల మహిళలు ఒకరిని ఒకరు వరుసలతో ఆప్యాయంగా పలకరించుకుంటూ రంగులు పూసుకుని కేరింతలు వేశారు ఈ కార్యక్రమంలోడా ఎస్ నాగవాణి , రేణుక సులోచన, వసుమతి ,హేమ, స్వాతి రజిని ,భాగ్యలక్ష్మి తో పాటు 100 మంది మహిళలు పాల్గొన్నారు

# తొర్రూరు పట్టణంలో ఘనంగా హోలీ సంబరాలు

**తొర్రూర్ మహా:** తొర్రూరు డివిజన్ కేంద్రంలో హోలీ పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి. మంగళవారం చంద్రగ్రహణం ఏర్పడడంతో కొన్ని వర్గాల ప్రజలు మాత్రమే హోలీ పండుగ సంబరాలతో జరుపుకున్నారు .పట్టణంలో , సెలవు కావడంతో ప్రభుత్వ ఉద్యోగులు పాఠశాలల విద్యార్థులు , పట్టణంలోని కొన్ని కాలనీలలో కొంతమంది వ్యాపారస్తులు, జర్నలిస్ట్ వర్గాలు కొంత ఆలస్యంగా హోలీ సంబరాలను మొదలుపెట్టారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ గులాబీ, వివిధ రంగులతో ముఖాలకు , రంగులు పూసుకుంటూ , కేరింతలతో హోలీ హోలీ అంటూ సంబరాలరంగుల పండుగని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చా సురేష్ ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ చక్రపాణి కోశాధికారి చిదురాల శ్రీనివాస్, ప్రకాశ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన హోలీ వేడుకల్లో అధ్యక్షులు డాక్టర్ రామ్ నరసయ్య ,పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి , డా.కె. యాదగిరిరెడ్డి, ప్రతాపని వెంకటేశ్వర్లు, డాక్టర్ పి కిరణ్ కుమార్ , తమ్మి ఉపేందర్, టి వెంకట్ రెడ్డి , ఆర్ సి దామర సరేష్ ,జోన్ చైర్మన్ చిదురాల నవీన్ కుమార్ రమణారెడ్డి నాల్ల కృష్ణమూర్తి, జర్నలిస్టులు దూలం శ్రీనివాస్, నారాయణరాజు, మెరుగు రమేష్, లకావత్ యాదగిరి, ఎనగందుల సంతోష్ ,సోమేష్, సిరికొండ విక్రం ,ఎడ్ల మహేష్, కిరణ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రొద్దుటూరు గౌరీ శంకర్, వజినపల్లి అనిల్ కుమార్, బీరప్ప నగర్ లో మైత్రి సొసైటీ సభ్యులు సంపత్ రెడ్డి రమేషు తదితరులు పాల్గొన్నారు



# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### కోలాహలంగా వెంకన్న,అలివేలు మంగమ్మల ప్రతిమల ఊరేగింపు



**హన్మకొండ మహా:** హన్మకొండ, కరీంనగర్ ప్రదాన రహదారి లోని హసన్ పర్తి మండల కేంద్రంలో ప్రముఖ ప్రాచీన ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మంగళవారం ఉదయం భక్తుల సందడితో కోలాహలంగా నెలకొంది. ఎర్రగట్టు గుట్ట వద్ద కొనసాగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా హసన్ పర్తి లోని ఆలయంలో వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగమ్మల ప్రతిమలకు పూజారులు వేదమంత్రోచ్చారణలతో పూజలు నిర్వహించారు. అనంతరం కోరిన వారికి కోరికలు తీర్చే కొంగు బంగారంగా వరాలనిచ్చే దేవత ప్రతిమలను పెద్ద రథ చక్రం బండిపై ఉంచి, ఊరేగింపును కొనసాగించారు ప్రతి ఏటా మార్చి హెూళీ ఫాల్గుణ పౌర్ణమి రోజున ప్రారంభమై ఐదు రోజుల పాటు కొనసాగుతుంది. ఈసారి చంద్రగ్రహణం ఉండడం వలన కళ్యాణ మహోత్సవం రద్దు చేశారు. ఎర్రగట్టు వెంకన్నా కోటి దండాలంటూ భక్తులు తాళ్ళతో కట్టిన రథాన్ని లాగుతూ ప్రదాన రహదారులలో ఊరేగించారు. అనంతరం ఎర్రగట్టు దేవాలయానికి దేవతా ప్రతిమలను చేర్చారు. ఈ బ్రహ్మోత్సవాల ర్యాలీలో స్థానిక కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, 66 వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కో..ఆర్డినేటర్ బిగుళ్ళ సురేష్ లతో పాటు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్థానిక సీఐ వట్టే చేరాలు తన సిబ్బందితో బారీ బందోబస్త్ ను ఏర్పాటు చేశారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత కలెక్టర్లదే

### సమావేశంలో కలెక్టర్లకు సీఎం పలు కీలక సూచనలు

### పాల్గొన్న వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు







**మహా వరంగల్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు పై హైదరాబాద్ సచివాలయంలో మంగళవారం జిల్లాల కలెక్టర్ల తో సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, చిన్నా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని గ్రామ సభల్లో సంక్షేమ పథకాల వారీగా ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. పజా ప్రభుత్వంలో అందిస్తున్న రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధి దారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ముఖ్యంగా విద్యా వ్యవస్థలో ప్రజా ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేసేందుకు సమీపంలోని మెడికల్ కాలేజీలకు అనుసంధానం చేయాలని తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లుల చెల్లింపులు కచ్చితంగా అందేలా చర్యలు చేపట్టాలని 99 డేస్ ప్రోగ్రాం లో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని సీఎం సూచించారు.



# మంత్రి పొంగులేటిని కలిసిన జిల్లా కలెక్టర్

**హనుమకొండ మహా:** ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్ మంగళవారం హైదరాబాద్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భం గా మంత్రి కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేసి, జిల్లాలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆకాంక్షించారు.

# తొర్రూరులో కోడి పందాల కలకలం

**తొర్రూరు మహా:** తొర్రూరు మండలంలోని గుర్తూరు గ్రామ శివారులో గల మామిడి తోటలో 3గంటల సమయంలో కోడి పందాలను నిర్వహిస్తున్నారని నమ్మదగిన సమాచారంతో దాడి చేసినట్లు తొర్రూరు సబ్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోడి పందాలు నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులతో పాటు రూ. 65,400, 17 కోళ్లు , 4 సెల్ ఫోన్లు,3 మోటర్ సైకిల్ లు ఒక బొలెరో వాహనం ను సీజ్ చేసి నిర్వాహకుల మీద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఎవరైనా పేకాట, కోడిపందాలు నిర్వహించిన పాల్గొన్న వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై ఉపేందర్ హెచ్చరించారు.



# ట్యాంక్ బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

## రజక సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేపల్లి రాజు (మైకెల్)



**హనుమకొండ మహా:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నెలకొల్పాలని బిసి రజక సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేపల్లి రాజు (మైకేల్) మంగళవారం రజక సంఘం సమావేశంలో మాట్లాడారు. దొరలు పెత్తం దారులపై పోరాడిన చరిత్ర కలిగిన చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు. ఆమె విగ్రహాన్ని ట్యాంక్ బండి పై ఏర్పాటుచేసి ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. రజకులు ఎన్నో ఏళ్లుగా అసమానతలకు గురవుతున్నారని ఇంకా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్నారని రజక మహిళల పై ఈనాటికి అక్కడక్కడ లైంగిక దాడులకు గురవుతున్నారని బీసీ సామాజిక వర్గంలో కూడా అట్టడుగు స్థాయిలో ఉన్న రజకులను రాజకీయంగా ఉద్యోగ పరంగా ఈ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ముఖ్యమంత్రి చొరవ తీసుకొని ఐలమ్మ జయంతి లోగా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

# తూర్పు జర్నలిస్టుల హోలీ సంబరాలు

**వరంగల్ తూర్పు నియోజకవర్గంలో యూనియన్ల కు అతీతంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ తూర్పు జర్నలి స్టులు ఆనం దోత్సాహాల నడుమ రంగులు పూసుకుంటూ కలర్ ఫుల్ గా ఎంజాయ్ చేశారు.**







# కొమ్మాల జాతరలో ముస్తాబైన ప్రభ బండి

## ప్రారంభించిన డిసిసి అధ్యక్షులు కుడా చైర్మన్ ఇనగాల





**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలం కొమ్మాల గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతు న్నాయి. ఈ సందర్భంగా ఆత్మకూరు మండలం అక్కెంపేట గ్రామ సర్పంచ్ ముద్దం సాంబయ్య ఆధ్వర్యంలో ముస్తాబు చేసిన ప్రభ బండిని హన్మకొండ డిసిసి అధ్యక్షులు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మన ప్రాంత సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే కొమ్మాల జాతరలో ప్రభ బండ్ల ఊరేగింపు అత్యంత విశిష్టమైనదని స్వామి వారి ఆశీస్సులు ప్రజలం దరి పై ఉండాలని, ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. గ్రామ ప్రజలు ఇంతటి భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించడం అభినం దనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, చైర్మన్, కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని, ప్రభ బండికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కలర్ ఫుల్‌గా మారిన గ్రేటర్ వరంగల్

## నగరంలో అంబరాన్నంటిన హోలీ సంబరాలు

## ఆర్గానిక్ రంగులకు ప్రాధాన్యం ఇచ్చిన ప్రజలు

## హోలీకి చంద్రగ్రహణం




మహా వరంగల్ బ్యూరో: గ్రేటర్ వరంగల్ నగరంలో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. నగరంలోని వివిధ వ్యాపార సంఘాలు, వ్యాపారస్తులు, కార్మిక సంఘాలు, హోలీ వేడుకల్లో పెద్ద చిన్నా తేడా లేకుండా ప్రజలు పల్లె నుంచి పట్టణాల వరకు కులమతాలకు అతీతంగా ఆనందంగా రంగులు చల్లుకున్నారు.ముఖ్యంగా యువత డీజే సౌండ్స్, డప్పు చప్పుళ్ళు బ్యాండ్ భాజాల నడుమ రంగులు పూసుకుంటూ కలర్ ఫుల్ గా ఎంజాయ్ చేశారు. నగరంలో కొన్నిచోట్ల చంద్రగ్రహణం కారణంగా మధ్యాహ్నం 1:00 లోపే వేడుకలను ముగించుకున్నారు.

### గేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో హోళీ

హనుమకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో హోలీ సంబరాలు అంబరాన్ని తాకాయి. సీనియర్లు జూనియర్లు అనే తేడా లేకుండా ఎంతో ఉత్సాహంగా డీజే సౌండ్స్ నడుమ రేన్ డాన్స్ స్టెప్పులు వేస్తూ వైవిధ్యమైన డాన్స్‌లతో అదరగొట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, ప్రెస్ క్లబ్ బాధ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. అయితే చంద్రగ్రహణం కారణంగా వేద పండితులు సూచించిన ప్రకారం సాంప్రదాయాలను పాటించాలనే ఉద్దేశంతో నగరంలో కొన్నిచోట్ల హోలీ సంబరాలు మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట వరకు నగరంలో వేడుకలు ముగించేశారు. గ్రహణం కారణంగా నగరంలో కొన్నిచోట్ల కొంతమంది హోలీ సంబరాలకు దూరంగా ఉన్న వారు బుధవారం కూడా హోలీ పండుగ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

### 28వ డివిజన్ లో హోళీ సంబురాలు

స్థానిక బీజేపీ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఎప్పటిలాగే స్థానిక ప్రజలకు, కార్యకర్తలకు మున్సిపల్ కార్మికులకు ఆర్గానిక్స్ రంగులు పంపిణీ చేశారు. గందె కల్పన నవీన్ కుటుంబ సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు, స్థానిక ప్రజల తో కలిసి హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

### మాజీ ఎమ్మెల్యే ఇంట్లో హోలీ సంబరాలు

వరంగల్ తూర్పు నియోజకవర్గం బిఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నివాసంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి ఘనంగా హోలీ సంబరాలు జరుపుకు న్నారు. ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమా నులతో క్యాంపు కార్యాలయం కిక్కిరిసి పోయింది. నరేందర్ వాణి దంపతులు ఎంతో ఉత్సాహంగా హోలీ సంబరాల్లో పాల్గొన్నారు.



